# ఆదిలాబాద్-మంచిర్యాల

# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

ఆదివారం 07 జులై 2024 , పేజీలు 05






## దివ్యాంగుడికి బ్యాటరీ వీల్చైర్ పంపిణీ

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,జులై06, సూర్య మేజర్ న్యూస్ :**

దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని భీమారం మండలం ఎల్కేశ్వరం గ్రామానికి చెందిన సూరం పవన్కుమార్ అనే దివ్యాంగుడికి జిల్లా స్త్రీ, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమశాఖ అధికారి కె. చిన్నయ్యతో కలిసి 1 లక్షా 20 వేల రూపాయల విలువ గల బ్యాటరీ వీల్చైర్ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలలో భాగంగా బ్యాటరీ వీల్చైర్ పంపిణీ చేయడం జరిగిందని, జిల్లాలో మరో 8 మందికి బ్యాటరీ వీల్చైర్స్ మంజూరు అయ్యాయని, త్వరలోనే అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డుల జారీ

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే





**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 జూలై సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులు జారీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ తో కలిసి ఇద్దరు ట్రాన్స్ జెండర్లకు ధ్రువపత్రాలు, గుర్తింపు కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో దరఖాస్తు చేసుకున్న 24 మంది ట్రాన్స్ జెండర్ లకు దరఖాస్తులను పరిశీలించి దృవపత్రాలు, గుర్తింపు కార్డులు అందజేయడం జరిగిందని, ప్రభుత్వం ప్రజలందరికి సంక్షేమం దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్షేత్రస్థాయి అధికారి పి. రవికుమార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాల పై

## ఎక్సైజ్ అధికారుల దాడుల

**కడెం,జూలై 6,సూర్య మేజర్ న్యూస్**

ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నరసింహారెడ్డి ఆదేశాల మేరకు కడెం మండలంలోని నర్సాపూర్,మాసాయిపేట్, ఎల్లాపూర్,లక్ష్మీసాగర్,కొత్త మద్దిపడగ గ్రామాల్లో ఎక్సైజ్ అధికారులు శనివారం విస్తృతంగ దాడులు నిర్వహించారు. ఈ దాడులలో 4 కేసులు నమోదు చేసి ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి 5 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకొని లక్ష్మీ సాగర్ గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో 20 డ్రమ్ములలో పులియ బెట్టిన సుమారు 2000 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. ఈ దాడులలో ఎక్సైజ్ ఎస్ఐ వసంత్ రావు,ఎన్ఫోర్స్మెంట్ సీఐ అక్బర్ హుస్సేన్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.



## బాబు జగ్జీవన్ రామ్ కు

## కాంగ్రెస్ ఘన నివాళులు



**ఆదిలాబాద్ టౌన్,సూర్య మేజర్ న్యూస్**

మహనీయుల జయంతి వర్ధంతిలను జరుపుకోవడమే కాకుండా వారి ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని డిసిజిబి చైర్మన్ వడ్డీ భోజ రెడ్డి అన్నారు. బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ శ్రేణులు ఘన నివాళులు అర్పించారు .స్థానిక జగ్జీవన్ రామ్ చౌక్లోని విగ్రహం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి సమాజానికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సమాజహితమే లక్ష్యంగా ఆయన తన జీవితాన్ని గడిపారన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం దళితుల సంక్షేమాన్ని విస్మరించింది అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అన్ని వర్గాలకు న్యాయం చేసే దిశగా ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి ,డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ భూపెల్లి శ్రీధర్, పట్టణ అధ్యక్షులు నగేష్, కయ్యుం అప్రోచ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు

## మెరుగైన విద్యనందించాలి

### - ఐటిడిఎ పివో కుష్బు గుప్తా

**తిర్యాణి,జులై06,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్త సూచించారు. శనివారం జిల్లాలోని తిర్యాని(గి) ఆశ్రమ పాఠశాల,



గిన్నెదరి ఆశ్రమ పాఠశాల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం నుండి విద్యార్థులకు అందుతున్న వివిధ రకాల వస్తువులపై విద్యార్థులను అడిగి తెలుసుకొని వారికి పాఠాలు బోధించి వారితో కలిసి భోజనం చేశారు.రిజిస్టర్లు అవకతవకలు ఉన్న నేపథ్యంలో సిబ్బందిని మందలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ పీవో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతిరోజూ మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నిత్యం పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, వంటగది, స్టోర్ రూమ్, తాగునీరు,మరుగుదొడ్లు శుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి చదవడం, రాయడం తప్పనిసరిగా రావాలని ఉపాధ్యాయులకు సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సకాలంలో ఔషధాలు ఉంచనందున ఫార్మసిస్ట్ కు, పివో ఆదేశాలు ఉల్లంఘించినందుకు అక్కడి ఏటిడిఓకి షోకాజు నోటీసు జారీ చేశారు. వర్షాల నేపథ్యంలో దోమల వలన వ్యాపించే డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా, వసతి గృహ పరిసరాలలో వర్షపు నీరు నిలువకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య



## చిన్నారులకు ఆటపాటలతో విద్యను బోధించలి ... సిడిపిఓ నరసమ్మ



**తలమడుగు,జులై06,సూర్య మేజర్ న్యూస్**

చిన్నారులకు ఆటపాటలతో విద్యను అందించలని ఐసిడీఎస్ సిడిపిఓ నరసమ్మ అన్నారు. జిల్లా కేంద్రంలోని కృష్ణవేణి కాలేజీలో తలమడుగు మండల అంగన్వాడి టీచర్లకు ప్రీ స్కూల్ ట్రైనింగ్‌ను ఏర్పాటుచేసి వారికి తగు సూచనలను అందించడం జరిగింది. చిన్నారులతో ఎలా ఉండాలి వారిని ఆటపాటలతో వారికి అర్థమయ్యే రీతిలో విద్యను అందించాలని సూచించారు.పూర్వ ప్రాథమిక విద్యలో భాగంగా శనివారం పలు అంశాలపై అంగన్వాడీ టీచర్లకు సలహాలు సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నరసమ్మతో పాటు సూపర్వైజర్లు జై.విజయ,శృతి, సుజాత,ముంతాజ్,అనిల్ తలమడుగు మండల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మాతా,శిశు ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే.



**మంచిర్యాల టౌన్, జులై 6,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా కేంద్రం లోని మాతా శిశు ఆసుపత్రి భవనం నిర్మాణంకు వారంరోజుల్లో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు వెల్లడించారు.శనివారం గోదావరి రోడ్‌లోని మాతా,శిశు ఆసుపత్రిని ఎమ్మెల్యే సందర్శించారు.ఈసందర్భంగా వైద్యులు, పేషంట్లతో ఎమ్మెల్యే మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐబీ స్థలంలో మాతా,శిశు ఆసుపత్రి నిర్మాణంకు అనుమతి లభించిందని చెప్పారు.త్వరితగతిన భవనం నిర్మాణం జరిపించి ప్రస్తుతం మాతా,శిశు ఆసుపత్రి వల్ల మహిళలు పడుతున్న అవస్థలను తొలగిస్థానని భరోసా ఇచ్చారు. మాతా శిశు ఆసుపత్రిని గోదావరి తీరాన నిర్మించడం వల్లనే సమస్యలు తలెత్తుతున్నాయని ఆరోపించారు. ఆసుపత్రిలో రెండురోజుల క్రితం రాత్రి విద్యుత్ అంతరాయం కలగడం విచారకరమన్నారు. మరోసారి రోగులు ఇబ్బంది పడే పరిస్థితి తీసుకురావద్దని ఆసుపత్రి నిర్వహణ అధికారిని ఆదేశించారు.ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు. ఆసుపత్రి ఉద్యోగులు విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు.వైద్యులు,అన్ని విభాగాల సిబ్బంది,టెక్నీషియన్ లు సమయపాలన పాటించాలని ఆసుపత్రికి వచ్చే మాతా, శిశువులకు ఇబ్బందులు కలిగించవద్దని ఎమ్మెల్యే సూచించారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**బెల్లంపల్లి, జూలై 6, సూర్య మేజర్ న్యూస్:**

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఎంసిపిఐ(యు)పార్టీ జిల్లాకార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో శనివారం రోజున బెల్లంపల్లి తాసీల్ధార్ కి వినతిపత్రం ఇవ్వడం



జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ గత ఎన్నికల్లో గెలిచిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాసమస్యల పరిష్కారంలో విఫలమైయ్యాయని, ఎన్నికల్లో కల్లబొల్లి మాటలు, ప్రతిజ్ఞలు, పలుకుతూ చేతల్లో అమలు కాని హామీలను మాటల్లో చెప్పి అమాయక ప్రజలను మోసగించి గద్దెనెక్కి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మరిచి పాలన కొనసాగిస్తుందని, ఆరు గ్యారంటీలను అమలు చేయడం లేదని, ఇందిరమ్మ ఇండ్ల జాడేలేదని, ప్రజాపాలనలో దరఖాస్తులు చేసుకున్న అర్హులకు ఎటువంటి పథకాలు అందడం లేదని, ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని, విద్యార్థులకు ఇప్పటి వరకు పుస్తకాలు,బట్టలు అందలేదని,నిరుద్యోగుల కొరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదని,రైతు బంధు,దళిత బంధు,రుణమాఫీ,పెన్షన్స్ పెంపు,తులం బంగారం వంటి తదితర ప్రజాసంక్షేమ పథకాల విషయాలలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని,ఇచ్చిన హామీలను, గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని, లేనియెడల ఎంసిపిఐ(యు) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కార్యదర్శి ఆరెపల్లి రమేష్,యువజన సంఘ నాయకులు ఆరెపల్లి సతీష్,సబ్బని రాజశేఖర్, పోలోజు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు చట్టాలపై అవగాహన

### - జెండర్ స్పెషలిస్ట్ కృష్ణవేణి

**నేరడిగొండ, జులై 6,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని లకంపూర్ ఆశ్రమ పాఠశాలలో శనివారం రోజున ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినిలకు చట్టాలపై అవగాహన కల్పించారు. మహిళా ,శిశు సంక్షేమ శాఖ సాధికార ఆధ్వర్యంలో భారతీయ న్యాయ సంహిత జులై 1 నుంచి అమలులోకి వచ్చిన చట్టం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థినులకు చదువు యొక్క ప్రాముఖ్యత సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో రాలించాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్ రావు ఉపాధ్యాయులు విద్యార్థినులు పాల్గొనడం జరిగింది.



## ఘనంగా శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**బెజ్జూర్,జూలై 6,సూర్య మేజర్ న్యూస్:**

బెజ్జూర్ మండల కేంద్రంలో శనివారం డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా బిజెపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మొక్కలు నాటారు.ఈ సందర్భంగా డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ



సమైక్య భారతావని కోసం ప్రాణాలర్పించిన త్యాగశీలి అని ఆయన సేవలను వారు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జాడి దిగంబర్,కుమ్మరి తిరుపతి,మెస్రం రాజారాం,కుబిడే రాకేష్,సడ్మెక రమేష్,బెనికి శ్యాంసుందర్,పద్మాకర్,లింగయ్య,సామల తిరుపతి పాల్గొన్నారు.

## ఎంపీపీ జడ్పిటిసీ ఎంపిటిసిలకు సన్మానం



**గుడిహత్నూర్ జూలై 6 మేజర్ సూర్య న్యూస్**

ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిల కోఅకోప్షన్ నెంబర్ పదవీ కాలం ముగియడంతో శనివారం మండల కేంద్రంలోని ఎంపిడిఒ కార్యాలయంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా వారిని మండల స్థాయి అధికారులు సిబ్బంది శాలువాలతో సన్మానించారు జెడ్పిటిసి పతంగేబ్రహ్మానంద్ మాట్లాడుతూ రాజకీయ నాయకుల పదవి విరమణ అంటూ ఏమీ ఉండదని ప్రజల తరఫు నుండి వారి సమస్యలు పరిష్కారం కోసం పోరాడుతూనే ఉంటామని అన్నారుఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి బీ సునీత, ఎంపిడిఓ మహ్మద్ అబ్దుల్ హై, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ భాగ్యలక్ష్మి ఎంపీపీ జ్ఞాను వైస్ ఎంపీపీ భరత్ కోఆప్షన్ మెంబర్ షేక్ జమీర్ ఎంపీటీసీలు, పీఏసీ ఎస్ చైర్మన్ సంజీవముండే,ఎంఏపీఓ శ్యాముల్, ఎంఈఓ నారాయణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి ఒక మృతి

**కెరెమెరి,జులై06,సూర్య మేజర్ న్యూస్**

బేల మండలంలోని దుబ్బగుడా గ్రామానికి చెందిన కోడ మారుతి అనే వ్యక్తి శనివారం గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై విజయ్ కుమార్ తెలిపారు. కిరణ్ మేడి మండలంలోని పెద్ద కరెన్జివాడ గ్రామంలో రాథోడ్ టీకరం వద్ద గత సంవత్సరం నుండి పాలేరుగా పనిచేస్తున్నాడు. మృతుడు తన భార్యతో గత రెండు నెలల క్రితం నుండి మనస్పర్ధలు రావడంతో తన పుట్టింటికి వెళ్ళింది. అప్పటినుండి మారుతి మద్యానికి బానిసై మద్యం మత్తులో పురుగుల మందు తాగిఒ ఆత్మహత్య చేసుకున్నాడు. భార్య మీరాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.



## బదిలీ పై వెళ్తున్న ఉపాధ్యాయలకు సన్మానం

**పెంచికల్పేట్,జులై 6,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట్ మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో శనివారం పదోన్నతి,బదిలీలలో పాఠశాల నుండి వెళ్లిన ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు వీడ్కోలు సన్మానం ఏర్పాటు చేసారూ బదిలీ మరియు పదోన్నతి పొందిన సుజాత నాగేష్ శ్రీధర్ రమాదేవి కళావతి,విజయ్‌లకు సన్మానించారు. అదేవిధంగా బదిలీపై ఈ పాఠశాలకు వచ్చినటువంటి ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు స్వాగతి సన్మానము చేసారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల ఉపాధ్యాయులు యాదగిరి గంగాభవాని, లక్ష్మి భారతి, ఆత్మరామ్ సంతోష్ సాదీయ మొదలగు వారు పాల్గొన్నారు.



## అన్ని సర్పాలు విషపూరితమైనవి కావు

**- ఎఫ్డీఓ విజయ్ కుమార్**

**కాసిపేట, జులై 6 ,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండల కేంద్రంలోనీ తెలంగాణ మోడల్ స్కూల్లో



శనివారం అటవీశాఖ అధికారులు ఫ్రెండ్స్ ఆఫ్ స్నేక్ సొసైటీ వారితో కలిసి సర్పాలపై విద్యార్థులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఫ్ డి ఓ విజయ్ కుమార్ మాట్లాడుతూ సర్పాలకు మన ఆహారపు గొలుసు నందు చాలా ప్రత్యేక స్థానం ఉందని,సర్పాలు అంతరించిన యెడల రైతుల ధాన్యం పాడు చేసే ఎలుకలు,కీటకాలు సంఖ్య పెరిగి ధాన్యం పాడయ్యే అవకాశం ఉందని తెలిపారు.తదుపరి స్నేక్ సొసైటీ సభ్యుడు యశ్వంత్ మాట్లాడుతూ మన భారత దేశంలో ఇప్పటి వరకు 278 రకాల సర్పాలు ఉన్నాయని, అందులో 217 జాతులు విషపూరితం కానివని ,మిగిలిన 61 జాతులు విషపూరితమైనవని, అందులో 40 జాతుల వరకు సర్పాలు సముద్ర భాగంలోనే ఉంటాయని, మిగిలిన 21 జాతికి సంబంధించిన సర్పాలు విషపూరితమైనవి ఉన్నప్పటికిని,అందులో నాలుగు సర్పాలు మనం సాధారణంగా చూస్తుంటామని మిగిలినవి చాలా అరుదుగా కనిపిస్తాయని తెలిపారు.తెలంగాణలో సాధారణంగా నాలుగు రకాల విషపూరిత సర్పాలు మాత్రమే ఉన్నాయి అని,మనము తగు జాగ్రత్తలు తీసుకున్నాచో పాము కాటుకు దూరంగా ఉండవచ్చని, ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకున్నచో మన ఇంటి మన పరిసరాలకు దరిదాపుల్లో రావనీ తెలిపారు. పాము కరిచినప్పుడు ఆ ప్రదేశం నందు కట్టు కట్టడం లాంటివి చేయకూడదని,నోటి ద్వారా ఆ ప్రాంతం నుండి రక్తాన్ని స్వీకరించడం వలన ఇద్దరికీ ప్రాణాపాయం ఉంటుందని,ఐస్ గడ్డలు ,కానీ కరెంట్ షాక్ ఇవ్వడం లాంటివి చేయకూడదని వీలైనంత తొందరగా ప్రథమ చికిత్స అనంతరం దగ్గరిలోను హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్లయితే ప్రాణాపాయం నుండి బయటపడవచ్చనీ తెలిపారు. వివిధ రకాల విషపూరిత, విషపూరితం కానీ పాములను ప్రత్యక్షంగా చూపిస్తూ వారికి అవగాహన కల్పించారు. తదుపరి విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలను స్నేక్ సొసైటీ సభ్యులు యశ్వంత్ ఇచ్చారు. అనంతరం పాఠశాల ఆవరణలో వనమోత్సవంలో భాగంగా చెట్లను నాటడం జరిగింది. కార్యక్రమంలో స్నేక్ సొసైటీ సభ్యుడు రాకేష్, అటవీశాఖ అధికారులు బి.ప్రవీణ్ నాయక్, గౌరీ శంకర్ ప్రభాకర్ శ్రీనివాస్,యుగేందర్ , కళాశాల ప్రిన్సిపల్ అందె నాగ మల్లయ్య , గణేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఖైరిట్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలి

**- డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్**

**వాంకిడి, జులై 6సూర్య మేజర్ న్యూస్,**

మండలంలోని ఖైరిట్ గ్రామానికి బీటీ రోడ్డు మంజూరు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గొడిసెల కార్తిక్ డిమాండ్ చేశారు. డివైఎఫ్ఐ యూత్ సర్వేలో భాగంగా శనివారం మండలంలోని ఖైరిట్ గ్రామంలో పర్యాటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. గ్రామానికి రోడ్డు, ఒర్రెపై వంతెన నిర్మాణానికి అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రోడ్డుతో పాటు అనేక సమస్యలు నెలకొని ఉన్నాయని, సీసీ రోడ్డు, మురికి కాలువల నిర్మాణం చేపట్టాల్సి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిఖిల్ గ్రామ యువకులు భూపేష్, ప్రభాకర్, వివేక్, కోటేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు చెల్లించాలి

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు రాజేందర్**

**వాంకిడి, జులై 6.సూర్య మేజర్ న్యూస్,**

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు వేతనాలు



చెల్లించాలని సీఐటీయు జిల్లా అధ్యక్షుడు రాజేందర్ డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సరాండి టోల్ ప్లాజాలో పని చేస్తున్న కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టోల్ ప్లాజాలో పని చేస్తున్న ప్రతీ కార్మికుడికి రూ.26 వేల వేతనం చెల్లించాలని అలాగే ఈఎస్ఐ, పిఎఫ్ జమా చేయాలని డిమాండ్ చేశారు. జీత భత్యాల్లో తేడాలు లేకుండా ఒకే రకమైన వేతనాలు చెల్లించాలని అన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఇంద్రా, కార్యదర్శి రాకేష్, కోశాధికారి శశికుమార్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యుడు వెలికాల కృష్ణమాచారి. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దిన్కర్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్, తదితరులు పాల్గొన్నారు.

## క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో అభివృద్ధి పనుల పై ఎమ్మెల్యే సమీక్ష సమావేశం

**రామకృష్ణాపూర్, జులై 06, సూర్య మేజర్ న్యూస్**

క్యాతనపల్లి మున్సిపల్ కార్యాలయంలో శనివారం ఉదయం



చెన్నూర్ శాసనసభ్యులు డా. జి. వివేక్ వెంకటస్వామి, మున్సిపల్ చైర్ పర్సన్, వివిధ వార్డ్ కౌన్సిలర్లు అధికారులతో రివ్యూ మీటింగ్ లో పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కార్యాలయం వివిధ విభాగాల వారీగా సమీక్ష సమావేశం నిర్వహించారు, ఈ సమావేశం నందు గౌరవ శాసనసభ్యులు పట్టణంలో జరగబోయే అభివృద్ధి పనులను త్వరత్వరగా చేపట్టి పూర్తి చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు, అలాగే ఇంకా అభివృద్ధి పనులు చేపట్టడం కొరకు అవసరమయ్యే స్థలాల గురించి మండమర్రి తాసిల్దార్ తో చర్చించడం జరిగింది, మిషన్ భగీరథ పథకం కింద ఇంటింటా నల్ల కనెక్షన్ల గురించి సభ్యులను అడిగి తెలుసుకున్నారు, పట్టణంలో అర్హులకు నల్ల కనెక్షన్లను ఇవ్వవలసిందిగా మిషన్ భగీరథ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సమావేశం పూర్తయిన తర్వాత స్థల పరిశీలనలో భాగంగా పట్టణంలోని చెత్తను వేయుటకు డంప్ యార్డ్, స్మశాన వాటికలు కొరకు స్థల సేకరణ గురించి మందమర్రి తాసిల్దార్ తో మాట్లాడటం జరిగింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ, ఇంచార్జ్ మేనేజర్ కృష్ణ ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్ అచ్యుత్, టౌన్ ప్లానింగ్ బి రాజ్ కుమార్, మిషన్ భగీరథ ఇంజనీర్ మనోజ్, మందమర్రి తాసిల్దార్ చంద్రశేఖర్, మిషన్ భగీరథ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



**పట్టణ అభివృద్ధి పనులను**

## త్వరలోనే ప్రారంభిస్తాం

**- పట్టణ అభివృద్ధికై అధికారులకు నివేదికలు అందజేసిన ఎంఎల్ఏ**



**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

నిర్మల్ జిల్లా ఖానాపూర్ పట్టణ అభివృద్ధి, పట్టణ వార్డుల్లో నూతన డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల పనుల కొరకు నిధులు మంజూరు చేయాలని ఇటీవల నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ కమిషనర్ అండ్ డైరెక్టర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వి. పి గౌతం ఐఏఎస్ కు అదే విధంగా ఖానాపూర్ పట్టణంలో ఆగిపోయిన రోడ్డు విస్తరణ పనుల సత్వర ప్రారంభ చర్యల కొరకు చీఫ్ ఇంజినీర్ జియఉద్దీన్ ఇఎన్ సి లను ఖానాపూర్ నియోజక వర్గ ఎంఎల్ఏ వెడ్మ బొజ్జు పటేల్ మర్యాదపూర్వకంగా కలిసి అభివృద్ధి పనుల నివేదిక అందించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఖానాపూర్ మున్సిపాలిటీ పట్టణ అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేసి, అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని అన్నారు. వారి వెంట ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ రాజూర సత్యం, వైస్ చైర్మన్ కావలి సంతోష్ , కౌన్సిలర్ లు, నాయకులు షబ్బీర్ పాషా పరిమి సురేష్, తదితరులు ఉన్నారు.

## బాబూ జగ్జీవన్ రామ్ సేవలు చిరస్మరణీయం



**నిర్మల్ జులై 6, సూర్య మేజర్ న్యూస్**

దేశ మాజీ ఉపప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్మల్ మున్సిపల్ కార్యాలయంలో శనివారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ కౌన్సిల్ సభ్యులతో కలిసి జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి, నివాళులర్పించారు. అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన మహనీయుడని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఇందులో కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

## టెర్మినల్ బెనిఫిట్స్ అందజేత

**కాసిపేట,జులై 6 , సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియాలోని కాసిపేట - 2 వ గనికి చెందిన ఉద్యోగులు మచ్చ రమేష్ (సీనియర్ మైనింగ్ సర్దార్) ,కర్రె రాజు (జనరల్ మజ్దూర్) కి రావలసిన టెర్మినల్ బెనిఫిట్స్ సోషల్ సెక్యూరిటీ ఫండ్, మ్యాచింగ్ గ్రాంట్ చెక్కులను రమేష్ భార్య మచ్చ రోజా కి 20,63,918 రూపాయలు, కర్రె రాజు భార్య కర్రె జ్యోతికి 21,80,494 రూపాయల చెక్కులను గని మేనేజర్ లక్ష్మినారాయణ, సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ రావు , ఏఐటియూసీ పిట్ సెక్రటరీ గొల్ల శ్రీనివాస్, సంక్షేమాధికారి భార్గవ్,తదితరులు కలిసి అందజేశారు.



## వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాసుపత్రి ఎదుట కాంట్రాక్టు సిబ్బంది ధర్నా

**బెల్లంపల్లి, జులై 6, సూర్య మేజర్ న్యూస్:**
బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ శనివారం బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో పేషంట్ కేర్, శానిటేషన్, సెక్యూరిటీ విభాగాల్లో అనేక




సంవత్సరాలుగా దాదాపు 34 మంది కాంట్రాక్ట్ కార్మికులు పనిచేస్తున్నారు. వీరికి గత నాలుగు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదు ఇప్పటికైనా రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖమంత్రి దామోదర రాజనర్సింహ, రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లు వెంటనే స్పందించి తమకు పెండింగ్ వేతనాలు ఇప్పించేలా కృషి చేయాలని డిమాండ్ చేశారు. లేని ఎడల జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## యువత వ్యాపార రంగంలో రాణించాలి

**జైనూర్ జులై06 సూర్య మేజర్ న్యూస్**
కొమురం భీమ్ అసిఫాబాద్ జిల్లా మండల్ కేంద్రంలోని యోగేష్ అనే యువకుడు నూతనంగా ఎలక్ట్రానిక్ షాపు శనివారం ఆయన ప్రారంభించారు ఈ షాప్ ని జే ఏ సి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ గ్రంథాలయ చైర్మన్ కనుక యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఉద్యోగుల వైపు చూడకుండా వ్యాపార రంగంలో



రాణించాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు ఆత్రం భీమ్రావు రాథోడ్ ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి

**ఖానాపూర్ రూరల్ జూలై 6 సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా ఖానాపూర్ మండలంలోని గోసంపల్లె గ్రామంలో బిజెపి పార్టీ వ్యవస్థాపకులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఘనంగా నిర్వహించినారు. అనంతరం మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు టేకు ప్రకాష్, నాయకులు వొడ్నాల రాజేశ్వర్, ఆనంద రాజ్ కుమార్, సెర్ల అంజన్న, రాజేందర్, రవి తదితరు నాయకులు పాల్గొన్నారు.

## పట్టణంలో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులు

**ఖానాపూర్ టౌన్ జూలై 6 సూర్య మేజర్ న్యూస్**
ఖానాపూర్ పట్టణంలో పారిశుద్ధ్య పనులు ప్రతిరోజు కొనసాగుతున్నాయి.వర్షాకాలంలో దోమలు విజృంభించకుండా ఉండటానికి, విష జ్వరాలను అరికట్టడానికి అనునిత్యం పారిశుద్ధ్య పనులను చేస్తున్నారు. శనివారం రోజు 8 వ వార్డు లో పిచ్చి మొక్కలను తొలగించి దోమల నివారణ మందును పిచికారి చేసినారు. అలాగే విద్యానగర్లోని నవోదయ కోచింగ్ సెంటర్ సంధిలో దోమల మందును పిచికారి చేసినారు. అనునిత్యం అన్ని వార్డులలో మొలకెత్తిన పిచ్చి మొక్కలను తొలగిస్తున్నారు. డ్రైనేజీలలో, డ్రైనేజీ పక్కన, దోమలు వృద్ధి చెందే స్థలంలో దోమల మందును పిచికారి చేస్తున్నారు. దోమల లార్వాలను నాశనం చేసి, దోమ కాటు వలన వచ్చే విష జ్వరాలను వీలైనంత ఎక్కువగా అరికట్టాలనే ఉద్దేశంతో పనిచేస్తున్న మున్సిపాలిటీ పాలకవర్గాన్ని, మున్సిపాలిటీ అధికారులను, పారిశుద్ధ్య సిబ్బందిని ప్రజలు అభినందిస్తున్నారు. ఫోన్ కొట్టగానే వెంటనే స్పందిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్ లకు కౌన్సిలర్లకు తదితర కాలనీవాసులు ధన్యవాదములు తెలిపినారు.

## ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలి

### - ఎంపీడీవో రాములు నాయక్

**ముధోల్, జులై 6,సూర్య మేజర్ న్యూస్**
ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటాలని ఎంపీడీవో రాములు నాయక్ అన్నారు. శనివారం మండలంలోని తరోడ గ్రామంలో వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కలను ఇంటింటికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రతి ఇంటి ఆవరణలో మొక్కలను నాటాలన్నారు. మొక్కలు మానవ



మనుగడకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. సకల ప్రాణ కోటి జీవించటానికి అవసరమైన గాలి, నీరు, ఆహారం, మంచి వాతావరణం లభించటానికి ముందు జాగ్రత్తగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులున్నారు.

## నీరటి నిరటి మల్లేష్ కుటుంబాన్ని పరామర్శించిన బీజేపీ నాయకులు



**కడెం,జూలై 6, సూర్య మేజర్ న్యూస్ :**
గత కొద్ది రోజుల క్రితం లింగపూర్ గ్రామానికి చెందిన నిరటి మల్లేష్ చనిపోవడం జరిగింది. అయితే శనివారం రోజున నీరటి మల్లేష్ కుటుంబాన్ని బీజేపీ జిల్లా నాయకులు చైతన్య తో పాటు పలువురు బీజేపీ నాయకులు పరామర్శించారు. ఇందులో బిజెవైయం మండల అధ్యక్షుడు రంజిత్, బూత్ అధ్యక్షులు బెల్లల రాజేందర్, , ఓబీసీ మోర్చ మండల కార్యదర్శి గాడుపు మనోజ్, తదితరులు పాల్గొన్నారు.

## లారీ, ఆటో ఢీకొని ముగ్గురు మృతి

**ముధోల్, జులై6 ,సూర్య మేజర్ న్యూస్**
నిర్మల్ జిల్లా బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామానికి సరిహద్దు ప్రాంతమైన ధర్మాబాద్ తాలూకా సరిహద్దుల్లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.ఎదురుగా వస్తున్న లారీ ఢీకొని ముగ్గురు మృతి చెందారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.నిజామాబాద్ జిల్లా నవీపేట్ మండలంలో జరిగే మేకల సంతకు మహారాష్ట్ర ధర్మాబాద్ తాలూకా రత్నల్లి గ్రామానికి చెందిన నలుగురు వెళ్లి ఆటోలో మేకలు తెస్తున్న క్రమంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీ కొనడంతో ఈ ఘటన సంభవించిందని స్థానికులు తెలిపారు. ధర్మాబాద్ కు చెందిన ముజీబ్ ఆటో డ్రైవర్ ఘటన స్థలంలోనే మృతి చెందాడు. కాగా తీవ్రంగా గాయపడిన ధర్మాబాద్ కు చెందిన గణేష్ గణేష్ నిజామాబాద్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. రత్నేల్లి గ్రామానికి చెందిన మరో వ్యక్తి మృతి సమీప ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు మరో ఇద్దరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు స్థానికులు తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## బి ఎం ఎస్ మహాసభను విజయవంతం చేయాలి




**శ్రీరాంపూర్, జులై 6, సూర్య మేజర్ న్యూస్:**
శ్రీరాంపూర్లో జరగనున్న బిఎంఎస్ 28వ ద్వైవార్షిక మహాసభలను విజయవంతం చేయాలని బిఎంఎస్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య శనివారం సాయంత్రం 4 గంటలకు నస్పూర్ శ్రీరాంపూర్ ప్రెస్ క్లబ్ పత్రిక విలేకరుల సమావేశంలో అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ బిఎంఎస్ 28వ ద్వైవార్షిక మహాసభలు తేది 14.07.2024 శ్రీరాంపూర్ ఏరియా సిఈఆర్ క్లబ్లో జరుగుతాయని అన్నారు. జరగబోయే మహాసభలను విజయవంతం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేసినారు.ఈ మహాసభలలో ప్రారంభకులు బండి సంజయ్ కుమార్ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కొత్త కాపు లక్ష్మారెడ్డి జేబీసీసీఐ, బొగ్గు పరిశ్రమలు ఇంచార్జ్, అతిథులుగా సుధీర్ గురుడే, ఏబీ కిమ్స్ ప్రధాన కార్యదర్శి, తూర్పు రామ్ రెడ్డి,ప్రధాన కార్యదర్శి బి.ఎం.ఎస్ తెలంగాణ స్టేట్, పాల్గొంటున్నారు అని అన్నారు.అలాగే సింగరేణి వ్యాప్తంగా పరిశ్రమ పరిరక్షణ కార్మిక హక్కుల సంరక్షణ కొరకు ఈ మహాసభలలో కార్మికుల పరిశ్రమ పరిరక్షణ కొరకు సుదీర్ఘముగా చర్చించి నిర తీర్మానాలు ఆమోదించి కార్మికులకు ప్రయోజనం చేకూర్చే విధంగా,పరిశ్రమను పరిరక్షించేందుకు కృషి చేస్తామని,నూతన బొగ్గు గనుల ఏర్పాటు కొరకు కృషి చేస్తామని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు తెలంగాణ రాష్ట్ర కొంగుబంగారమైన సింగరేణి పరిశ్రమను తెచ్చే విధంగా పరిశ్రమను పరిరక్షించేందుకు, కోట్లాది రూపాయల సింగరేణి కార్మికుల ఆదాయ పన్ను రియంబర్స్ మెంట్ యాజమాన్యమే చెల్లించాలని అన్నారు. సింగరేణి వ్యాప్తంగా మెరుగైన విద్య కొరకు కేంద్రీయ విద్యాలయాలు ఏర్పాటుకు కృషి చేస్తామని అన్నారు. సింగరేణి సంస్థకు రావలసిన బొగ్గు విద్యుత్ బకాయిలు 28 వేల కోట్ల రూపాయలు సంస్థకు చెల్లించే విధంగా కృషి చేయుట,సింగరేణి పరిశ్రమలో రక్షణ కమిటీలలో జాతీయ సంఘాల సభ్యులకు ప్రాతినిధ్యం కల్పించాలని, స్వచ్ఛమైన త్రాగునీరు సింగరేణి కార్మికులకు అందించుటకు రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్ ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు అందించుటకు కృషి చేయుట, సంస్థలో జరిగిన అవినీతి అక్రమాలపై దర్యాప్తు సంస్థల ద్వారా విచారణ జరిపించి బాధ్యులైన అధికారుల పైన చర్యలు తీసుకొనుటకు కృషి చేయుట జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నాతాడి శ్రీధర్ రెడ్డి ఏరియా ఉపాధ్యక్షులు, రాగం రాజేందర్, కట్కూరి సతీష్ కుమార్, దొంతుల రాజేంద్రప్రసాద్, గోనె రామకృష్ణ, అడిగోప్పుల రాజకుమార్, కుంట రాజు, పోతరాజు రాజేందర్, ఆసరి విజయ్ కుమార్, గసికంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోయా చిక్కుడులో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**ముధోల్,జూలై06,సూర్య మేజర్ న్యూస్**
రైతులు సాగు చేస్తున్న సోయచిక్కుడు పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని డాట్ సెంటర్ శాస్త్రవేత్తలు అన్నారు. శనివారం మండలంలోని రాంటెక్, మచ్కల్ గ్రామాల్లో రైతులు పండిస్తున్న సోయాపంటలను క్షేత్రస్థాయిలో సందర్శించారు. ఈ సందర్భంగా సోయా చిక్కుడు పంటలపై కాండంతో ఈగ అక్కడక్కడ కనిపిస్తుందని అన్నారు. వీటి నివారణ కోసం క్లోరిపైరిపాస్ 2.5 మీ.మీ, డైక్లోరోవాస్ ఒక మిల్లీమీటర్ నీటిలో కలిపి పిచికా రి చేయాలన్నారు. లేదా ఫ్లోరంట్రా నీలిప్రోల్ 0.4 మీ.మీటర్లు ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్ర వేత్త నర్సయ్య, శాస్త్రవేత్త కార్తీక్, ఏవో భాస్కర్ నాయక్, ఏఈఓ విలాస్, రైతులు పాల్గొన్నారు.



# పెంబి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### - ఘనంగా సంపూర్ణత అభియాన్ ప్రారంభోత్సవం
### -ఆకట్టుకున్న విద్యార్థుల నృత్యాలు

**పెంబి, జులై 6,సూర్య మేజర్ న్యూస్:**

సంపూర్ణత అభియాన్ లో భాగంగా పెంబి మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం పెంబి మండల కేంద్రంలోని నీతి ఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషనల్ బ్లాక్ లో భాగంగా సంపూర్ణతా అభియాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, నీతి ఆయోగ్ ప్రత్యేక అధికారి సుమోదా కపూర్




లతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ముందుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల వరకు విద్యార్థులు, స్థానిక ప్రజలతో నిర్వహించిన ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. అనంతరం స్థానిక ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి కలెక్టర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాథమిక, ఉన్నత, కేజీబీవీ పాఠశాలల విద్యార్థులు చేసిన నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నీతి ఆయోగ్ ప్రతిపాదిత ఆస్పిరేషనల్ బ్లాక్, సంపూర్ణతా అభియాన్ లో పెంబి మండల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అత్యంత వెనుకబడిన, మారుమూల 500 మండలాలను నీతి ఆయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ లుగా ఎంపికచేసి అభివృద్ధికి చర్యలు చేపడుతుందన్నారు. ఇందులో భాగంగా ఎంపికైన పెంబి మండల అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. ప్రభుత్వ శాఖల సమన్వయంతో పాటు మండల అభివృద్ధికి ప్రజల సహకారం, భాగస్వామ్యం అవసరమని అన్నారు. సంపూర్ణతా అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశుద్యం, సామజిక అభివృద్ధి, మహిళా శిశు సంక్షేమం వంటి ఆరు అంశాలలో వందశాతం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూడునెలల కార్యకారణ రూపొందించి, ప్రతి గ్రామంలో నిర్ధేశిత లక్ష్యాలు వంద శాతం పూర్తి చేయడానికి కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. పెంబి మండలం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఐఐఐటీ బాసరలో ఐదుగురు విద్యార్థులు సీటు పొందడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. పాఠశాలల్లో విద్యార్థుల డ్రాప్ అవుట్ లు లేకుండా చర్యలు చేపట్టాలన్నారు. అంగన్వాడీల ద్వారా పిల్లలకు, బాలింతలకు పోషకాహారం అందించాలని, ఐదు సంవత్సరాల లోపు పిల్లలను కచ్చితంగా అంగన్వాడీల్లో చేర్పించాలని సిబ్బందిని ఆదేశించారు. స్వయం సంఘాల మహిళలకు శిక్షణలు అందించి, మార్కెటింగ్



సౌకర్యం కల్పించాలని సూచించారు. ఇప్పటికే ప్రతి మండలానికి ప్రత్యేక అధికారులను నియమించామని, అధికారులంతా గ్రామాల్లో సంపూర్ణత అభియాన్ కమిటీల ద్వారా నిర్దేశిత ఆరు అంశాలలో సాధిస్తున్న పురోగతిని పారదర్శకంగా నమోదు చేయాలన్నారు. మండలంలో టెలి మెడిసిన్ సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు.

స్థానిక సంస్థల ఆదనపు కలెక్టర్ మాట్లాడుతూ, సంపూర్ణత అభియాన్ కార్యక్రమంలో నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా వంద శాతం పూర్తి చేయాలన్నారు. పెంబి మండలంలోని అన్ని గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేసి, విద్య, వైద్యం, సామాజిక అభివృద్ధి, పారిశుధ్యం, మహిళా శిశు సంక్షేమం వంటి అంశాలలో అభివృద్ధి సాధించాలని సూచించారు. నీతి అయోగ్ ఆస్పిరేషన్ బ్లాక్ సంపూర్ణత అభియాన్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పథకాల లబ్ధిదారులు, స్వయం సంఘాల మహిళలు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ది పొందిన తీరును వివరించారు. అంతకుముందు నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు కలెక్టర్ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. ఐఐఐటీ బాసరలో ప్రవేశాలు పొందిన ఐదుగురు విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డీఆర్డివో విజయలక్ష్మి, డీఈవో రవీందర్ రెడ్డి, డీపీవో శ్రీనివాస్, డీఎంహెచ్ఓ ధన్ రాజ్, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డీడబ్లువో నాగమణి,ఎంపీడీఓ రమాకాంత్, తహసీల్దార్ లక్ష్మణ్, ఎంపీవో రత్నాకర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు స్వప్నిల్ రెడ్డి, తులాల శంకర్, బోరె రమేష్, ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు,అంగన్వాడీ,ఆశా, ఐకేపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు

**రామకృష్ణాపూర్, జులై 06, సూర్య మేజర్ న్యూస్**

భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు జాతీయవాది డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకల్లో భాగంగా శనివారం రామకృష్ణాపూర్ బిజెపి కార్యాలయంలో బిజెపి పట్టణ అధ్యక్షులు వేముల అశోక్ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు అనంతరం భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు అమ్మ పేరు తో14వ వార్డులోని 75వ బూతులో చెట్లు నాటడం జరిగింది, కార్యక్రమంలో కేంద్ర ఫిలిం బోర్డ్ సభ్యులు ఆర్మూల పోశం . బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి కట్ట ఈశ్వర చారి. మాసు సత్యనారాయణ. సీనియర్ నాయకులు బంగారు వేణుగోపాల్. ఠాగూర్ ధన్ సింగ్. దండు రాజేందర్. పట్టణ ఉపాధ్యక్షులు వైద్యా శ్రీనివాస్. బీజేవైఎం పట్టణ ప్రధాన కార్యదర్శి బద్రి సతీష్. బిజెపి పట్టణ కార్యదర్శి పాకాల ప్రభాకర్. బిజెపి పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు పాకాల శ్రీలత. నాయకులు మోత్కూరు దేవేందర్. ఈదునూరి రంజిత్. తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తున్న ప్రభుత్వాలు

**రామకృష్ణాపూర్, జులై 06, సూర్య మేజర్ న్యూస్**

పేద విద్యార్థులను ప్రభుత్వాలు చదువులకు దూరం చేస్తున్నాయని తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు, న్యాయవాది రాజలింగు మోతే అన్నారు. శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలో సంఘం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులను చదువులకు దూరం చేయాలనే ఉద్దేశంతోనే కార్పొరేట్ సంస్థలకు



కొమ్ము కాస్తూ, ప్రభుత్వ విద్యా సంస్థలను నిర్వీర్యం చేస్తున్నాయన్నారు. బలహీనవర్గాల విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించడం లేదని, హాస్టల్లో విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెరిగిన ధరలకు అనుగుణంగా పెంచడం లేదన్నారు. ప్రైవేట్ యూనివర్సిటీలను తీసుకొచ్చి, ప్రభుత్వ యూనివర్సిటీల్లో పేద విద్యార్థులు చదవకుండా దూరం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## డిగ్రీ కళాశాలలో మరిన్ని సౌకర్యాలు కల్పిస్తాం - ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

**లక్షెట్టిపేట , సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల ఉన్నతి కోసం మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు. శనివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు నిర్మాణ దశలోనున్న జూనియర్ కళాశాల, హైస్కూల్ ను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా ఆధ్వర్యంలో అధ్యాపకులు ఎమ్మెల్యేకు డిగ్రీ కళాశాలలో నెలకొన్న పలు సమస్యలను విన్నవించారు. ముఖ్యంగా డిగ్రీ కళాశాల ఉన్నతీకరణలో భాగంగా అన్ని వసతులతో మరో అంతస్తు నిర్మాణానికి ఎమ్మెల్యే నిధులను కేటాయించినట్లు, వచ్చే సోమవారం నుంచి పనులు ప్రారంభించాలని సంబంధిత అధికారులను ఎమ్మెల్యే అక్కడిక్కడే ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1200 మందికి పైగా విద్యార్థులుండటం అభినందించదగిన విషయమని ప్రిన్సిపాల్ ను, అధ్యాపక బృందాన్ని ఎమ్మెల్యే మెచ్చుకున్నారు. అదే విధంగా విద్యార్థినుల సంఖ్యను మరింతగా పెంచడానికి కృషి చేయాలని, అవసరమైన హాస్టల్ ఇతర వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీనిచ్చారు. విద్యార్థినిలు కళాశాలకు సమయానికి వచ్చి, పోయేలా ఆర్ టీ సీ బస్సును నడపాలని మంచిర్యాల డీ ఏం ను ఫోన్ లో ఎమ్మెల్యే ఆదేశించారు. వచ్చే ఏడాదికి 1500 మంది విద్యార్థులు కళాశాలలో ఉండేలా కృషి చేయాలని, ప్రభుత్వ కళాశాలను, సంస్థలను కాపాడటంలో అందరూ భాగస్వాములవ్వాలని కళాశాల సిబ్బందికి సూచించారు. అంతకముందు హిస్టరీ విభాగం లెక్చరర్స్, ఆధ్వర్యంలో గెస్ట్ లెక్చరర్స్ సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టు, గెస్ట్ లెక్చరర్స్ ఉద్యోగ భద్రత విషయంలో స్పష్టతను కలిగి ఉందని, త్వరలోనే సమస్యలు పరిష్కారిస్తామని ఎమ్మెల్యే వారికి హామీనిచ్చారు. డిగ్రీ కళాశాల ప్రవేశాల విషయంలో కీలకమైనటువంటి ఎన్ సీ సీ యూనిట్ మంజూరు కు కృషి చేస్తామని ఎమ్మెల్యే వివరించారు. జూనియర్ కళాశాల, హై స్కూల్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు కఠినంగా ఉంటాయని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చల్ల నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షుడు చింత అశోక్ కుమార్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆరీఫ్, కౌన్సిలర్ రాందేని వెంకటేష్, సురేష్ నాయక్, నాయకులు పింగళి రమేష్, వెంకటస్వామి గౌడ్, కొత్త వెంకటేశ్వర్లు, బియ్యాల తిరుపతి, రాజు, గోప రమేష్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ గంగయ్య, కళాశాల సిబ్బంది ఉన్నారు.

